SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 76 [incorrectly printed as "75"], number 10 (Nov 5, 1982)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

5-11-82
150 పైసలు



దసరా సంచిక

# మనలో మాట

ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన "విద్యార్థి లోకం వ్యాసరచన పోటీ" కి అనుకున్న దాని కన్నా చాలా ఎక్కువ సంఖ్యలో వ్యాసాలు వచ్చాయి. వాటన్నిటినీ పరిశీలించి, ఫలితాలని వెలువరించడానికి కొంత ఆలస్యం అనివార్యం అయింది.

వ్యాసరచన పోటీలో ఎంతో ఉత్సాహాన్ని, ఆసక్తిని ప్రదర్శిస్తూ అసంఖ్యాకంగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనటం మిక్కిలి సంతోషకరమైన విషయం. వారందరికీ మా కృతజ్ఞతాభినందనలు.

పోటీకి వచ్చిన వ్యాసాల సంఖ్య నేటి విద్యార్థిలోకం ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతని సూచిస్తున్నదంటే అతిశయోక్తి కాదు.

ఈ పోటీలో 8 వ తరగతి చదివే బాల బాలికల నుంచి వృత్తి కళాశాలలో ఉన్నత విద్య నభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులవరకూ పాల్గొని తాము ఎదుర్కొంటున్న సమస్యలని తమ రచనలలో చక్కగా ప్రతిబింబింప చేశారు. నేటి విద్యా విధానంలోని అవకతవకలు, డొనేషన్‌లు, రిజర్వేషన్‌లు, విద్యాలయాలలో ముఖ్యమైన వసతులు లేకపోవటం, పరికరాల కొరత, కొంతమంది ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, పాఠ్యపుస్తకాల కొరత, హాస్టళ్ళలోని అస్తవ్యస్త పరిస్థితులు, విద్యార్థులపై రాజకీయాల ప్రభావం, బోధనా సిబ్బంది కొరత, ప్రభుత్వ విధానాలవల్ల ఏర్పడే సమస్యలు మొదలైన ఎన్నో విషయాలని గురించి తమ వ్యాసాలలో చక్కగా చర్చించారు. కొందరు విద్యార్థినీ విద్యార్థులు ఆ సమస్యలకి సరైన పరిష్కారాలు సూచించ లేకపోయినప్పటికీ మొత్తం మీద పోటీలో పాల్గొన్న వారంతా తమ సమస్యల పట్ల చక్కని అవగాహనని ప్రదర్శించారనే చెప్పవచ్చు. అయితే అందరికీ అన్ని బహుమతులూ యివ్వడం సాధ్యంకాదు కాబట్టి వచ్చిన వాటిలో మూడింటికి మొదటి, రెండవ, మూడవ బహుమతులని, మరో 25 వ్యాసాలకి ప్రత్యేక బహుమతులని, అందజేయడం జరిగింది. ఈ పోటీలో పాల్గొన్న వారందరికీ "ప్రత్యేక కానుక" ని పంపే ఏర్పాటు చేస్తున్నాము. అది త్వరలోనే ఆయా రచయిత (త్రు)లకి అందుతుంది.

బహుమతి పొందిన వ్యాసాల ప్రచురణ ఈ వారం నుంచే ప్రారంభిస్తున్నాము. వ్యాస రచయితల పేర్లని ఈ సంచికలోనే వేశాము.

ఈ సంచికలో మొదటి బహుమతి పొందిన వ్యాసంతోపాటు మూడు ప్రత్యేక బహుమతులు పొందిన వ్యాసాలని వేస్తున్నాము.

పై వారం రెండవ బహుమతి పొందిన వ్యాసాన్ని, ఆ పై వారం మూడవ బహుమతి పొందుకున్న వ్యాసాన్ని ప్రచురిస్తాము. ప్రత్యేక బహుమతులందుకున్న మిగిలిన వ్యాసాలని వీలువెంబట్టి వారానికి కొన్ని చొప్పున ప్రతివారం వేస్తాము.

ఈ వారం దసరా సంచిక కాబట్టి మామూలు శీర్షికలతో పాటు దసరా ప్రత్యేక కార్టూన్‌లు, శక్తి ఆరాధనకి సంబంధించిన ప్రత్యేక వ్యాసం, ఫొటోలు, సినిమా శీర్షికలో ప్రత్యేక ఇంటర్‌వ్యూ, ఛాయా చిత్రాలు ప్రచురించాము.

మా పాఠకులు, రచయిత (త్రు) లు, ఏజంట్లు, ...రికీ దసరా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]
శుక్రవారం : 5-11-'82
దుందుభినామ సం. ఆశ్వయుజ బ. చవి
సంపుటము 75 సంచిక 10
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఆరు మాసాల చందా రు. 42-90
పోస్టులో ఏడాది చందా రు. 85 80
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 00


## విషయానుక్రమణిక


ముఖచిత్రం :
శ్రీ దుర్గ
[ఫొటో : శ్రీమతి దేవయాని కౌర్ణి]

కథలు :
పండగ లొస్తున్నాయి జాగ్రత్త... 8
ఒకరోజు గడచింది ... 28
భేతాళుడుచెప్పినరాజకీయం... 59
సెకెండ్ హ్యాండ్ ... 68

సీరియల్ నవలలు :
రాగాగ్ని ... 20
నీలాకాశం ... 32
దాంపత్య సంగీతం ... 50

వ్యాసాలు, శీర్షికలు :
ఉత్తరాలు—5, లోకం పోకడ—10, ప్రశ్నావళి — 16, ధర్మపథం — 18, మా విద్యార్థిలోకం ఆశయాలు (మొదటి బహుమతి పొందిన వ్యాసం) — 25, శక్తి ఆరాధన—26, ప్రత్యేక బహుమతి పొందిన వ్యాసం—37, 'ఒక్కొక్క మెట్టు' నటి పూర్ణిమ—40, సినిమా 42, ప్రత్యేక బహుమతి పొందిన వ్యాసం—46, డాక్టర్ సలహాలు— 48, ప్రత్యేక బహుమతిపొందిన వ్యాసం-56, వారఫలం-58, వంటలు-17, హైదరాబాద్‌నోట్‌బుక్72, పాలక్కడ్ నిడ్జైరీ—74.